జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 1 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# శంషాబాద్ విమానశ్రయంలో డిఆర్ఐ అధికారులతో తనిఖీలు

- బ్యాంకాక్ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికులు అరెస్ట్
- వారి వద్ద నుండి 8.9 కోట్ల విలువ చేసే 25.45 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న డిఆర్ఐ అధికారులు






## మంచిరేవులలో 8.24 ఎకరాల

# నాగిరెడ్డికుంటను కాపాడిన హైడ్రా

-ప్లాట్లుగా మార్చి ప్రీకాస్ట్, ఇటుకలతో ప్రహరీలు, తాత్కాలిక గదులు నిర్మాణం
- హైడ్రా నిర్మాణాలను పూర్తిగా తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసి, హైడ్రా బోర్డులు ఏర్పాటు
- మాజీ ప్రజాప్రతినిధి ఎకరానికిపైగా కబ్జా
-నకిలీ పత్రాలు సృష్టించి వేరే వాళ్లకు విక్రయం
- నాగిరెడ్డి కుంటను హైడ్రా కాపాడడంతో స్థానికులు హర్షం

రాజేంద్రనగర్, మార్చి 31 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, మంచిరేవుల గ్రామంలో ఏకంగా చెరువును మాయం చేసేయాలని చూసిన కబ్జాదారుల ప్రయత్నాలను హైడ్రా మంగళవారం అడ్డుకుంది. కబ్జాదారులు కూడా సాధారణ వ్యక్తులు కాదు, బడా నిర్మాణ సంస్థలు. 8.24 ఎకరాల నాగిరెడ్డి కుంటకు నలువైపులా కబ్జాలకు తెరదీశారు. గ్రామ, రెవెన్యూ రికార్డుల్లో చెరువుగా స్పష్టమైన ఆధారాలున్నాయి. 8.24 ఎకరాల చెరువుగా హెచ్ ఎం డీ ఏ గుర్తించింది. చెరువు కనిపించకుండా ఏకంగా 20 ఫీట్ల టిన్ షీట్స్‌తో ప్రహరీ నిర్మించి 4 ఎకరాలకు బడా రియల్ ఎస్టేట్ సంస్థ ఫెన్సింగ్ వేసింది. 20 ఫీట్ల రేకుల గోడ కట్టి లోపల చెరువు ఉందనేది కూడా తెలియకుండా ఆక్రమణలకు తెగబడింది ఆ సంస్థ. మరో వైపు ఇంకో నిర్మాణ సంస్థ 3 ఎకరాలను కబ్జా చేసింది. స్థానిక మాజీ ప్రజాప్రతినిధి కూడా ఎకరానికిపైగా కబ్జా చేసి

## మహాలక్ష్మి పథకం ఒక చరిత్ర సృష్టించింది

- మహాలక్ష్మి పథకం 10 వేల కోట్ల మైలురాయిని చేరడం హర్షణీయం
-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- మహాలక్ష్మి పథకం అద్భుత విజయంతో సాధించడంతో శంషాబాద్ లోని ఆర్టీసీ బస్టాండ్ లో సంబరాలు
- కేక్ కట్ చేసి, మహిళ ప్రయాణికులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



## హనుమాన్ జయంతి శోభాయాత్ర ఏర్పాట్లపై సీపీ సజ్జనార్ పరిశీలన



## రేపటి నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి

-ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



# శంషాబాద్ విమానశ్రయంలో డిఆర్ఐ అధికారులతో తనిఖీలు

**- బ్యాంకాక్ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికులు అరెస్ట్**
**- వారి వద్ద నుండి 8.9 కోట్ల విలువ చేసే 25.45 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం**
**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న డిఆర్ఐ అధికారులు**



**రాజేంద్రనగర్,మార్చి 31 (ప్రజా జ్యోతి)** గుట్ట చప్పుడు కాకుండా విదేశాల నుంచి అక్రమంగా మత్తు పదార్థాలు సరఫరా చేస్తూ డిఆర్ఐ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది.డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విదేశాల నుండి అక్రమంగా మత్తు పదార్థాలు తీసుకు వస్తున్నారన్న పక్కా సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున బ్యాంకాక్ నుండి వచ్చిన విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా విమానంలో వచ్చిన ఇద్దరు ప్రయాణికులపై అనుమానం వచ్చి వారిద్దరిని అదుపులోకి తీసుకొని వారిని, వారి వద్ద ఉన్న లగేజీని స్కానింగ్ చేయడంతో అలాగేజి బ్యాగులలో మత్తు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. బ్యాగులో కవర్లను చుట్టి ముద్ద రూపంలో ఉన్న ఆకుపచ్చ పదార్థంతో యాడ్ చేసి తీసుకువచ్చారు దాన్ని పరిశీలించగా హైడ్రోపోనిక్ గంజాయిగా గుర్తించామని వారి వద్ద నుండి 25.45 కిలోల హైడ్రోపోని గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న హైడ్రోపోని గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో 8.9 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకొని వారిపై ఎన్డిపిఎస్ చట్టం 1985 నిబంధనల ప్రకారం కేసును నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# మహావీర్ 2625వ జన్మ కళ్యాణక్ మహోత్సవం ఘనంగా

**- మహావీర్ జైన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో జన్మ కళ్యాణక్ మహోత్సవం**



**బోయిన్ పల్లి, మార్చి 31 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ లోని ఇంపీరియల్ గార్డెన్‌లో శ్రీ మహావీర్ జైన్ సేవా సంఘ్ కోర్ కమిటీ సభ్యులు నిర్వహించిన భగవాన్ మహావీర్ 2625వ జన్మ కళ్యాణక్ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్రి రాజశేఖర్ రెడ్డి ,ఈటల రాజేందర్ కాంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, భగవాన్ మహావీర్ బోధనలు రెండు వేల సంవత్సరాలకు పైగా మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. “జీయో ఔర్ జీనే దో (లైవ్ ఽ లేట్ లైవ్)” అనే మహావీర్ సందేశం సమాజంలో శాంతి, సామరస్యానికి పునాది అని తెలిపారు. విభిన్నతలతో కూడిన సమాజంలో పరస్పర గౌరవం, సహనం అత్యంత అవసరమని అన్నారు.అలాగే “అహింసా పరమో ధర్మం” అనే జైన సిద్ధాంతం కేవలం హింస చేయకపోవడం మాత్రమే కాకుండా ప్రతి జీవిపై కరుణ చూపించే గొప్ప జీవన విధానమని వివరించారు. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే శ్రీ మహావీర్ జైన్ సేవా సంఘ్ నిర్వహిస్తున్న ధార్మిక, సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు.మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ ప్రాంతాల్లోని జైన్ సమాజం స్థానిక ఆర్థికాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, సామాజిక విలువలకు మార్గదర్శకులుగా నిలుస్తోందని తెలిపారు. తపస్సు, దానం వంటి ఉన్నతమైన విలువలను ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా జైన్ సేవా సంఘ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భగవాన్ మహావీర్ ఆశీస్సులతో అందరికీ శాంతి, ఆరోగ్యం, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహావీర్ జైన్ సేవా సంఘ్ కోర్ కమిటీ సభ్యులు ప్రదీప్ సురానా, పరాస్ రంకా, కిషోర్ ముత్తా, మహావీర్ టాటేడ్, బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, జెఏసి వెంకన్న, మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

**కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలోని ఇద్దరు కుమారులను చంపి ఆత్మహత్యకు పాల్పడిన తల్లి**



**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. తన ఇద్దరు కుమారులు కౌశిక్, కార్తీక్‌లను చంపి, తల్లి స్రవంతి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త ప్రవీణ్ ఇటీవల రెండో పెళ్లి చేసుకోవడమే ఈ ఘోరానికి కారణమని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా చెందిన ప్రవీణ్ కుమార్, స్రవంతి గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. అనంతరం ఇద్దరు కుమారులు పుట్టిన తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో గత రెండు సంవత్సరాలు నుండి విడివిడిగా ఉంటున్నారు. ప్రవీణ్ విడాకులు ఇవ్వకుండానే మరో యువతని వివాహం చేసుకోవడంతో గొడవలు ఇంకా ముదిరాయి. దీంతో అప్పటినుంచి పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగాయి. వరంగల్ జిల్లాలో ఇతనిపై కేసులు కూడా పెట్టడం జరిగింది. అయితే ఇటీవల మళ్ళీ స్రవంతిని మంచిగా చూసుకుంటానని తల్లి ఇంటి నుంచి కైతలాపూర్ తీసుకొచ్చాడు. కాగా నాలుగు రోజుల క్రితం ఇదే విషయంపై భార్యాభర్తల మధ్య గొడవ జరగగా పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళింది. అనంతరం భర్త ప్రవీణ్ పెద్దమనుషుల సమక్షంలో మంచిగా చూసుకుంటానని నమ్మించి భర్త తిరిగి ఇంటికి తెచ్చాడు. ఉదయం 9 గంటలకు భర్త బయటకు వెళ్లగానే స్రవంతి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టింది. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్ర ఏర్పాట్లపై సీపీ సజ్జనార్ పరిశీలన






**బోయిన్ పల్లి, మార్చి 31.(ప్రజా జ్యోతి):** ఈ నెల 2న జరగనున్న హనుమాన్ జయంతి సందర్భంగా తాడు బండ్ ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పరిశీలించారు.శోభాయాత్ర సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.తాడు బండ్ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లు, భద్రతా చర్యలను సీపీ సజ్జనార్ సమీక్షించారు.ఆలయంలో నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఎలివేటెడ్ కారిడార్ పనులు జరుగుతున్న నేపథ్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను బాంటియా గార్డెన్ మీదుగా మళ్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భద్రత పరంగా ఎలా ంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా దాదాపు 3000 మంది పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు చెప్పారు. అదనంగా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఏర్పాటు చేసి శోభాయాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని సన్నాహాలు చేస్తున్నట్లు సీపీ వెల్లడించారు.

# మహాలక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువు

**- మహిళ ప్రయాణికులకు రూ.10,000 వేల కోట్ల రూపాయలు ఆదా**
**- కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందన**



**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రజా జ్యోతి)** :మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలకు రూ.10,000 వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందనలు అన్నారు. మంగళవారం టీజీఎస్ఆర్టీసీ కూకట్ పల్లి డిపో జరిగిన సమావేశానికి కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పథకాన్ని మహిళా సాధికారతకు ఉత్తమ మార్గంగా అభినందించారు.రెగ్యులర్ గా వివిధ మార్గాలలో ప్రయాణిస్తున్న ఐదుగురు మహిళా ప్రయాణికులకు సన్మానం చేశారు .ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డిపో మేనేజర్ డి. హరి మాట్లడుతు మహా లక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువులాంటిధని, ప్రభుత్వానికి కూడ మంచి పేరు తేంచి పెట్టిందని అన్నారు..ఈ పథకం మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాడుతుంధని తెలియజేసినారు. ప్రజాపాలన ప్రజా పరిరక్షణ పథకంలో భాగంగా ఏఐవన్యు వైద్య బృందం చె టీజీఎస్ఆర్టీసీ ,కేపీ డిపో ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిచారు. వైద్య బృందం ఆరోగ్య చిట్కాలు, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ఇంజనీర్ బాలరాజు, కుకట్‌పల్లి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీలా అభివృద్ధికి పట్టుకొమ్మలు

**- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** సంక్షేమ సంఘాలు, అసోసియేషన్లు బస్తీ సమస్యల పరిష్కారంలో ముందుండాలని స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఆదివారం జరిగిన పర్వత నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో పార్టీకి చెందిన రాజారావు వర్గం విజయం సాధించింది. ఈ అసోసియేషన్ సభ్యులు మంగళవారం బండి రమేష్ నీ కూకట్ పల్లి లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ వారిని అభినందించారు. పర్వత నగర్ లో నెలకొన్న సమస్యలను అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు. దీనిపై రమేష్ స్పందిస్తూ బస్తీ తోపాటు నియోజకవర్గం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజరావ్ యాదవ్, వాసు, నరేష్, భర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సత్కారం



**అల్వాల్ మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, గోపో రమణ రెడ్డి, మన్మధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే సూర్య, చంద్రశేఖర్ (మాజీ ఎం.పి.పి) మరియు ఇతర పార్టీ నాయకులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని మార్గనిర్దేశం చేశారు.పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీకి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. పాల్గొన్న నాయకులు ఎంపీ ఈటల రాజేందర్ బాధ్యతలు తెలియ జేసి, పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**షాబాద్ మార్చి 31 (ప్రజాజ్యోతి )** గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన షాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివం౼ాల ప్రకారం షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడెం గ్రామ సమీపంలోని రోడ్డు పక్కన బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి దేహం లభించింది.మంగళవారం ఉదయం మల్లారెడ్డి గూడ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పొలాలలోకి వెళ్తుండగా రోడ్డు పక్కన ఉన్న బ్రిడ్జి వాగులో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రగతి మహిళా కళాశాల 2026 -బయోస్కోప్

**- ఫైనల్ ఇయర్ విద్యార్థినులు కళాశాల వీడి వెళుతున్నందుకు విచారాన్ని వ్యక్తం**
**- ఉపాధ్యాయులు ఇచ్చిన ఉత్సాహంతో జీవితంలో ముందుకెళ్తాం**
**- విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా కళాశాల ప్రగతి లక్ష్యంగా ముందుకెళ్తాం**
**- కళాశాల డైరెక్టర్ రవీందర్రావు**




**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** ప్రగతి డిగ్రీ మహిళా కళాశాల వివేకానంద నగర్ విద్యార్థులు 'బయోస్కోప్ మంగళవారం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు గాజులరామారం లోని సత్య గౌరీ కన్వెషన్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నో కార్యక్రమాలు ప్రదర్శించి సందడి చేశారు. ఫైనల్ ఇయర్ విద్యార్థినులు కళాశాల విడి వెళుతున్నందుకు విచారాన్ని వ్యక్తం చేసినప్పటికీ మూడు సంవత్సరాల కాలంలో కళాశాల నుండి, అధ్యాపకుల



నుండి ఎంతో నేర్చుకున్నానుని, ఆ ఉత్సాహంతో జివితంలో ముందడుగులు వేస్తానని చెప్పారు. ఈ వేడుకలకు కళాశాల ప్రెసిడెంట్ రంగా రావు, సెక్రటరీ ం డైరక్టర్ రవీందర్రావు, కళాశాల ప్రిన్సిపల్ అమారాధ శాస్త్రి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు పాల్గొని తమ అమూల్య అభిప్రాయాలను తెలిపారు. అనంతరం ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ శ్రీధరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబరీ, డైర్బర్స్, ఆత్మీయ అతిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరక్టర్ ం సెక్రటరీ రవీంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థియలకు అవసరమైన అన్ని నపతులు లాబ్స్, డిజిటర్ బోర్డులు, ప్రవేశపెడ్తూ విద్యార్థుల అభివృద్దే ధ్యేయంగా, కళాశాల ప్రగతే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రిల్సిపల్ అనూరాధా శాస్త్రి మహిళలు ఇండింపెండెంట్ గా ఉండవల్సిన కాలం ఇవీ అనీ, చదువును నిర్లక్ష్యం చేయవద్దని చెప్తూ 2025-26 వార్షిక నివేదికను తెలియ జేశారు. యాజమాన్య సహకారంతో కళాశాల అధ్యాపకుల టీమ్ తో మరింత ముందుకు తీసుకు వెళతామని చెప్పారు. ఇమెంట్ లో విద్యార్థి మలు అర్హత సాధించారని విద్యార్థినులు పాల్గొన్ని సంతాపాన్ని వ్యక్తం చేశారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ లోని ప్రతి గ్రూప్ నుండి "బెస్ట్ స్టూడెంట్ ' అవార్డు కూడా ఈసందర్భంగా విద్యార్థినులకు అందజేశారు! ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, భీమ్ ఓరి యంటడ్ కార్యక్రమాలు, రీమిన్స్, డాలు, 'మిపతి' ఆఊరు మరిపీజినీ' రావు ఆకట్టు కున్నాయి. ఈ వేడుకకు శ్రీనివాస, వాణి ప్రత్యేక ఆహ్వానితులుగా నిచ్చేసి కార్యక్రమాలను ఆద్యంతం తిలకించారు.

# రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్గి ఉండాలి

**- ఎస్సై వనం శిరీష**
**- నాంచేరి గ్రామంలో రోడ్డు భద్రత సైబర్ నేరాలపై అవగాహన**

**చేవెళ్ల మార్చి 31(ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రతతో పాటు సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఎస్సై వనం శిరీష సూచించారు. నాంచేరి గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులుమామిడి అశోక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అలైవ్--అరైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్ మరియు ఇతర నేరాల నియంత్రణపై గ్రామస్థులు, యువతకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా



పాటించడం, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అలాగే ఆన్‌లైన్ మోసాలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంతరం నర్సిములు గౌడ్, గోటూరి శంకర్ గౌడ్, మల్లేష్, రాజలింగం గౌడ్, శివలింగం గౌడ్, రాఘవేంద్ర గౌడ్, గడ్డమీది శంకర్ గౌడ్, పులుమామిడి శేఖర్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓల్డ్ ఆల్వాల్ అయ్యంగారి బస్తీలో సమస్యల పరిశీలన

**- డ్రైనేజీ సమస్యలపై మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హామీ**

**అల్వాల్ మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ ఆల్వాల్ పరిధిలోని అయ్యంగారి బస్తీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. బస్తీలో పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడిన ఆమెకు, ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిని, తరచుగా మురుగు నీరు నిలిచిపోతున్నదని వాసులు వివరించారు.డ్రైనేజీ పైపులు పాడైపోవడంతో పాటు సరైన ప్రవాహం లేకపోవడం వల్ల వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పాత వ్యవస్థను పూర్తిగా తొలగించి, ఆధునిక విధానంలో కొత్త డ్రైనేజీ పైపులు వేయాలని వారు కోరారు.వాసుల సమస్యలను శ్రద్ధగా విన్న శాంతి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా సమస్యకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు చంద్రశేఖర్, నరేందర్ స్వామి, శ్రీకాంత్‌తో పాటు నాయకులు లింగారెడ్డి, సాజిద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.



# మహాలక్ష్మి పథకం ఒక చరిత్ర సృష్టించింది

**- మహాలక్ష్మి పథకం 10 వేల కోట్ల మైలురాయిని చేరడం హర్షణీయం**
**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**- మహాలక్ష్మి పథకం అద్భుత విజయంతో సాధించడంతో శంషాబాద్ లోని ఆర్టీసీ బస్టాండ్ లో సంబరాలు**
**- కేక్ కట్ చేసి, మహిళ ప్రయాణికులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, మార్చి 31 (ప్రజా జ్యోతి)** మహాలక్ష్మి పథకం ఒక చరిత్ర సృష్టించిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 10 వేల కోట్ల ప్రయాణ చార్జీలను ఆధార్ చేసుకున్న సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి తో కలిసి సంబరాల్లో పాల్గొని కేక్ కట్ చేసి ఆర్టీసీ ఉద్యోగులకు ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళ ప్రయాణికులను, ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. డిసెంబర్ 9, 2023 నుండి నేటి వరకు కోట్ల మంది మహిళలు సురక్షితంగా, ఉచితంగా ప్రయాణించడం గర్వకారణం అన్నారు. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ విజయోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబితే ప్రతిపక్ష పార్టీలు హేళన చేసే అన్నారు. కానీ ప్రభుత్వం అలాంటివి పట్టించుకోకుండా మహిళలకు విజయవంతంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణాలు కొనసాగించింది అన్నారు. మహిళా శక్తికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ నీలిమ, ట్రాఫిక్ ఇంచార్జ్ సుశీల, సూపర్డెంట్ శేఖర్ రెడ్డి, శంషాబాద్ బస్టాండ్ కంట్రోలర్ సుధాకర్,స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు,ఆర్టీసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న రాంపూర్ సర్పంచ్

**- పేదింటి ఆడపిల్ల వివాహానికి రూ.10వేల రూపాయలు ఆర్థికసాయం అందజేత**
**- సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపిన నిరుపేద కుటుంబ సభ్యులు.**



**తలకొండపల్లి మార్చి31 (ప్రజాజ్యోతి)** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మెనుపెస్టులో ఇచ్చిన మాట ప్రకారంగా రెండవ పథకం కింద ఆడపడుచు పెళ్లి కానుక రూ.10పదివేల రూపాయలు తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ప్రకటించారు.ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామంలో ఆడపిల్లల వివాహానికి రూ.10వేల రూపాయలు ఇస్తా తమ ఊదారతను చాటుకుంటున్నారు.గ్రామంలోని బతికె గెలవమ్మా పెద్దకూతురు (అంజలి) పెళ్లి కానుకగా రూ.10వేల రూపాయలు మంగళవారం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి అందజేయడం జరిగింది.అదేవిధంగా గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్ 50 కేజీల బియ్యం,మాజీ సర్పంచ్ దుర్గపురం మన్నెమ్మయాదయ్య 50 కేజీల బియ్యం,మాజీ ఎంపిటిసి కటికెల భీమమ్మ యాదయ్య 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ సప్పిడీ జానయ్య,వార్డు సభ్యులు సునీతకృష్ణయ్య,దొరిబాయి లాలమ్మజంగయ్య,కటికల మధు యాదవ్,కాకి రామచంద్రయ్య,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,బిఆర్ఎస్ నాయకులు ఎండీ.షర్పుద్దీన్,ఎండీ.సలీం,పాండు రెడ్డి,మొక్తాల నరసింహ,బాలయ్య,జవీ ఎయా, సామెల్,యువ నాయకులు డి.యాదయ్య,సిఎచ్.శేఖర్,బోదాస్ నరసింహ,శ్రీశైలం,మహేష్ యాదవ్,రమేష్,మహేష్, శివ,పాల్గొన్నారు.

# ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ మార్చ్ 31 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్లోని పిస్తా హౌస్ చౌరస్తాలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మజ్జిగ వితరణ కార్యక్రమంలో పాల్గొని రహదారి వెంబడి వెళ్లే ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పిస్తా హౌస్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చే పనిని పూనుకోవడం నిజంగా చాలా గొప్ప విషయమని వారిని అభినందించారు మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చే ప్రయత్నం చేయడం ప్రజలకు ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారని ప్రతి ఒక్కరికి సేవాభావ గుణాన్ని పెంపొందించే విధంగా వారు చేసే సేవా కార్యక్రమాలను అభినందిస్తూ వారికి ప్రజల తరఫున చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సోమశేఖర్ రెడ్డి, సాయి జన్ శేఖర్,



మల్లికార్జున గౌడ్, సీనియర్ నాయకులు కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,బాలకృష్ణ గౌడ్, జిల్లాల ప్రవీణ్ రామాంజనేయులు, బింగి శ్రీనివాస్, మార్కా శీను,ఆటో బాలు, శ్యామ్ బాలు, ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు, కార్యదర్శి బొల్లం విజయ్ కుమార్, అధ్యక్షులు మహేందర్ జైస్వాల్, కార్యదర్శి పండిత్ విజయ్ కుమార్, పి లక్ష్మణ్, గంగాధర్ మహాజన్, సంతోషి , లతా మున్ని కుమారి, సంపత్ రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు

## మొయినాబాద్ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన 11 వ వార్డ్ కౌన్సిలర్ మధ్య పాగు మహేష్

**- గోశాల నుంచి గవర్నమెంట్ స్కూల్ వరకు రోడ్డు వేయించాలని కోరారు**
**- యెన్కెపల్లి గ్రామ ప్రజల సమస్యలపై దృష్టి**
**- సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ గౌతమ్ కుమార్**



**మొయినాబాద్, మార్చి 31( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామ అభివృద్ధి కోసం 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగ మహేష్ తహసిల్దార్ గౌతమ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు.ఇటీవల ప్రభుత్వం యెన్కెపల్లి రెవెన్యూ పరిధిలోని 180 సర్వే నంబర్‌లో గల 99 ఎకరాల 16 గుంటల భూమిని గోశాల కోసం స్వాధీనం చేసుకుంది. ఈ ప్రాంతంలో సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామస్తులు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహేష్ పేర్కొన్నారు.ప్రత్యేకంగా గోశాల నుండి యెన్కెపల్లి గవర్నమెంట్ స్కూల్ వరకు 33 పిట్ల వెడల్పుతో రహదారి వేయాలని కౌన్సిలర్ డిమాండ్ చేశారు. వర్షాకాలంలో రోడ్డు లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తుందని తెలిపారు.వినతిపత్రాన్ని స్వీకరించిన తహసిల్దార్ గౌతమ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. సమస్యను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసి రోడ్డు పనులు త్వరలో ప్రారంభించేలా చర్యలు చేపడతామని మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ తెలిపారు,

## మంజూరు చేయించిన 14 కోట్ల పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చూస్తాం

**మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్**



**ఉప్పల్ మార్చ్ 31 ప్రజా జ్యోతి** వి ఎస్ టి కాలనీ అమ్మవారి గుడి ముందు వీధి అలాగే ఆ పక్క వీధిలలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది. సుమారు రెండు సంవత్సరాల క్రితం మంజూరైనటువంటి ఈ సిమెంట్ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లడం జరిగింది అప్పటి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో చెప్పి తిరిగి నిధులను తీసుకురావడం జరిగింది ఎట్టకేలకు ఎమ్మెల్యే సహకారం సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పూర్తిచేయించి నేడు రోడ్లు వేయిస్తున్నందుకు స్థానిక బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సువర్ణ సుగుణాకర్ రావు రోహిత్ శ్రీనివాస్ రెడ్డి కట్ట బుచ్చన్న గౌడ్ హనుమంతరావు బూమ్ రావు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు సాధించిన గోన ఫిలిప్ కు అభినందనలు



**ఉప్పల్ మార్చ్ 31 ప్రజా జ్యోతి** మంగళవారం ఉప్పల్, స్వరూప్ నగర్ హోరేబ్ చర్చిలో హోలీ స్పిరిట్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డ్స్ ప్రోగ్రాంలో 'బెస్ట్ సేవారత్న" అవార్డుతో గోన ఫిలిప్ ను ఎచ్ ఎస్ సి థియోలాజికల్ యూనివర్సిటీ చాన్సలర్ బిషప్ ఆనంద్ సత్కరించారు.సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందించే ప్రముఖులను ఎంపిక చేసి జాతీయ స్థాయిలో ప్రకటించే ఈ ఇంటర్నేషనల్ ఐకాన్" అవార్డు తెలంగాణ , హైదరాబాద్, ఉప్పల్ వాసులు గోన ఫిలిప్ దక్కడం అభినందనీయం, గత 40 ఏళ్ళుగా గోన ఫిలిప్ చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని ప్రముఖ క్రైస్తవ నాయకులు అబ్రాహాము, జవహర్ కెన్నెడీ లు అన్నారు.ఈ సందర్భంగా ఫిలిప్ మాట్లాడుతూ సేవరత్న ఇంటర్నేషనల్ అవార్డు ద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందని కుల మతాలకు తీతంగా ప్రజలకు ముఖ్యంగా దళిత బహుజన మైనార్టీలకు సేవలు చేసేందుకు మరింతగా కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఉప్పల్ చర్చెస్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ గోనె పిలుపు కి అవార్డు సాధించిన సందర్భంగా యుసిపిఎ డబ్ల్యూ కమిటీ ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో పాస్టర్లు అశోక్ రాతీ తేజోమయ, జీడి యోహన్, భాస్కర్ జెరుషలేము మత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు వాహనాలు నడపాలి**

**-శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం**

**- శంషాబాద్ లో 3వ విడత అరైవ్ ఉ అలైవ్ కార్యక్రమం**

**- వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం**



**రాజేంద్రనగర్, మార్చి 31 (ప్రజా జ్యోతి)** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపి నాగభూషణం పేర్కొన్నారు.3వ విడత అరైవ్ ఉ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఓల్డ్ పిఎస్ జండా చౌరస్తా రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలపై శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు,స్థానికులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రమాద సమయంలో హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలను రక్షించుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పమన్నారు. సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహనాన్ని నడపాలన్నారు. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ముందు వస్తున్న వాహనాలను గమనించి వాహనాలు నడపాలని, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే జరిమానా తప్పదన్నారు. టాపిక్ నిబంధనలు ఎవరు అతిక్రమించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు డ్రైవ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిరేవులలో 8.24 ఎకరాల నాగిరెడ్డికుంటను కాపాడిన హైడ్రా

**-ప్లాట్లుగా మార్చి ప్రీకాస్ట్, ఇటుకలతో ప్రహరీలు, తాత్కాలిక గదులు నిర్మాణం**

**- హైడ్రా నిర్మాణాలను పూర్తిగా తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసి, హైడ్రా బోర్డులు ఏర్పాటు**

**- మాజీ ప్రజాప్రతినిధి ఎకరానికిపైగా కబ్జా**

**-నకిలీ పత్రాలు సృష్టించి వేరే వాళ్లకు విక్రయం**

**- నాగిరెడ్డి కుంటను హైడ్రా కాపాడడంతో స్థానికులు హర్షం**






**రాజేంద్రనగర్, మార్చి 31 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, మంచిరేవుల గ్రామంలో ఏకంగా చెరువును మాయం చేసేయాలని చూసిన కబ్జాదారుల ప్రయత్నాలను హైడ్రా మంగళవారం అడ్డుకుంది. కబ్జాదారులు కూడా సాధారణ వ్యక్తులు కాదు, బడా నిర్మాణ సంస్థలు. 8.24 ఎకరాల నాగిరెడ్డి కుంటకు నలువైపులా కబ్జాలకు తెరదీశారు. గ్రామ, రెవెన్యూ రికార్డుల్లో చెరువుగా స్పష్టమైన ఆధారాలున్నాయి. 8.24 ఎకరాల చెరువుగా హెచ్ ఎం డీ ఏ గుర్తించింది. చెరువు కనిపించకుండా ఏకంగా 20 ఫీట్ల టిన్ షీట్స్‌తో ప్రహరీ నిర్మించి 4 ఎకరాలకు బడా రియల్ ఎస్టేట్ సంస్థ ఫెన్సింగ్ వేసింది. 20 ఫీట్ల రేకుల గోడ కట్టి లోపల చెరువు ఉందనేది కూడా తెలియకుండా ఆక్రమణలకు తెగబడింది ఆ సంస్థ. మరో వైపు ఇంకో నిర్మాణ సంస్థ 3 ఎకరాలను కబ్జా చేసింది. స్థానిక మాజీ ప్రజాప్రతినిధి కూడా ఎకరానికిపైగా కబ్జా చేసి వేరేవాళ్లకు అమ్మేశారు. ఇలా 8.24 ఎకరాల చెరువును కబ్జా చేసి అమ్ముకునే ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంది. ప్లాట్లుగా మార్చుకొని ప్రీకాస్ట్ ఇటుకలతో ప్రహరీలు నిర్మించి అందులో తాత్కాలిక గదులు నిర్మించి ఉంటే.. వాటిని హైడ్రా పూర్తిగా తొలగించింది. చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసి.. హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. 8.24 ఎకరాల నాగిరెడ్డికుంట కబ్జాలకు గురైందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించి.. ఈ మేరకు చర్యలు తీసుకుంది. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకోవడంతో నాగిరెడ్డి కుంటను బతికించుకున్నామని.. ఏమాత్రం ఆలస్యం అయినా శాశ్వత నిర్మాణాలు వచ్చేసేవని పేర్కొన్నారు. హైడ్రా చర్యలను అభినందించారు.

# ఆల్వాల్ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం

**- పోలీసులతో సమన్వయానికి పిలుప**

**- ఆల్వాల్ ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్ల సమీక్ష**



**అల్వాల్ మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** ఆల్వాల్: రాబోయే హనుమాన్ జయంతి శోభాయాత్రలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఆల్వాల్ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశాన్ని ఎస్‌హెచ్ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ మతాల ప్రతినిధులు, శోభాయాత్ర నిర్వాహకులు, కాలనీ సంఘాల సభ్యులు, స్థానిక ప్రముఖులు హాజరై పండుగ ఏర్పాట్లపై చర్చించారు.సమావేశంలో ముఖ్యంగా శోభాయాత్రల రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా ఏర్పాట్లు, చట్టం–శాంతి పరిరక్షణ, అనుమతించిన సమయాల పాటింపు, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు, పోలీసులతో సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రతి శోభాయాత్రకు ప్రత్యేక మార్గాలను ఖరారు చేసి, ఆ మార్గాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ ప్రశాంత్ మాట్లాడుతూ, హనుమాన్ జయంతి శోభాయాత్రలు ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా నిర్వహించబడే ముఖ్యమైన వేడుకలని పేర్కొన్నారు. ఈ వేడుకలు శాంతియుత వాతావరణంలో, ఎటువంటి ఉద్రిక్తతలు లేకుండా జరగడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నిర్వాహకులు ముందుగా పోలీసుల అనుమతితో నిర్ణయించిన మార్గాలనే అనుసరించాలని, సమయపాలనను కచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే శబ్ద కాలుష్యం పెరగకుండా సౌండ్ సిస్టమ్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, నివాస ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ర్యాలీల సమయంలో యువత భావోద్వేగాలకు లోనుకాకుండా శాంతంగా వ్యవహరించాలని, ఎలాంటి వివాదాస్పద నినాదాలు లేదయువత భావోద్వేగాలకు లోనుకాకుండా శాంతంగా వ్యవహరించాలని, ఎలాంటి వివాదాస్పద నినాదాలు లేదా చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, పోలీసులతో సమన్వయం కొనసాగిస్తే వేడుకలు విజయవంతంగా పూర్తి అవుతాయని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో పాల్గొన్న మతపెద్దలు, నిర్వాహకులు మాట్లాడుతూ, హనుమాన్ జయంతి శోభాయాత్రలను పరస్పర గౌరవంతో, శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని నిర్ణయించారు.మొత్తానికి, పోలీసుల మార్గదర్శకాలను అనుసరించి, ప్రజల సహకారంతో ఈ ఏడాది హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.

## హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు కి ప్రత్యేక ఆహ్వానం.

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ శోభాయాత్ర నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విచ్చేయనున్నారు కావున ఈరోజు వారికి ప్రత్యేక ఆహ్వానాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గురువారం సాయంత్రం 4 గంటలకు బి.ఎన్.రెడ్డి.నగర్ చౌరస్తా నుండి సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తి,శక్తి,ఐక్యతకు ప్రతీకగా నిర్వహించే ఈ భవ్య హనుమాన్ శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు,మాజీ కార్పొరేటర్లు,పలు డివిజన్ల అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కౌకూర్ సామల లక్ష్మీ నగర్‌లో సీసీ రోడ్ల పనులు వేగవంతం

## - ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతం



**అల్వాల్ మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** మైనంపల్లి హనుమంతరావు అన్న నాయకత్వంలో, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సహకారంతో 189వ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. కౌకూర్ సామల లక్ష్మీ నగర్ కాలనీ పార్క్ రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 4 మీటర్ల వెడల్పుతో ఉన్న రోడ్డును, స్థానికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 6 మీటర్ల విస్తీర్ణంతో విస్తరించాలని కాలనీవాసులు జీహెచ్ఎంసీ అధికారులను పలుమార్లు కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి పనులను ప్రారంభించడం స్థానికుల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పార్క్ రోడ్డును విస్తృతంగా ఏర్పాటు చేయాలని చాలా రోజులుగా కృషి చేసిన ఫలితమే ఇది అని తెలిపారు. ఈ రోడ్డు ద్వారా కాలనీలో పండుగలు, సామూహిక కార్యక్రమాలు సులభంగా నిర్వహించుకునే అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. అలాగే మిగిలిన అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని, మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మరిన్ని రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అడ్వైజర్ గౌరీనాథ్, కవిత, ఖలీల్, కాంగ్రెస్ నాయకుడు సోను, కె.ఆర్. గౌడ, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**తలకొండపల్లి మార్చి31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఇటీవల ముగిసాయి. బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులు తమ కోరికలు తీర్చే విధంగా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ మొక్కలను హుండీలో సమర్పించుకుంటారు. అయితే మంగళవారం దేవుని పడకల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థాన చైర్మన్ లట్టుపల్లి రాజ్‌కుమార్, ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి ఈఓ స్నేహాలత, గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ అధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీని లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ. 65,756 రూపాయలు వచ్చినట్లు ఈఓ స్నేహాలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్, వార్డు సభ్యులు కడమోని రాము, గ్రామ పెద్దలు మోహనరెడ్డి, నర్సింహారెడ్డి, ఎం. రాజు, నరహరి, లట్టుపల్లి నర్సింహారెడ్డి, ఆంజనేయులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ జంగయ్య యాదవ్ ను కోరిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



**శామీర్ పేట్, మార్చి 31, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కౌన్సిల్లర్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ను కలిశారు. మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర జంగయ్య యాదవ్ ను కలిసి, పలు అభివృద్ధి పనుల మంజూరు కొరకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కీసర ఓఆర్ఆర్ నుండి రామలింగం పల్లి, ఉద్దెమర్రి మీదుగా రాజీవ్ రహదారి తుర్కపల్లి వరకు 4 లైన్ ల రోడ్డు విస్తరణ చేపట్టాలని జంగయ్య యాదవ్ ను కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్లర్ వార్డుల అభివృద్ధి కొరకు ప్రతీ వార్డు కు రూ. కోటి నిధులను మంజూరు చేయించి అభివృది కి సహకరించాలని వారు కోరారు. నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించినట్టు దోసకాయల వెంకటేశం తెలిపారు. కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, మల్లేష్, పాపిరెడ్డి, పార్టీ నాయకులు ఇర్రి రవీందర్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పనులను పరిశీలించిన అధికారులు



**తలకొండపల్లి మార్చి31 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో గ్రామ స్థాయిలో ఎలా అమలు చేస్తున్నారని ప్రత్యేక అధికారి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.వి.ంాామ్ కుమార్ అధ్వర్యంలో మండలంలోని చౌదర్ పల్లి మరియు చంద్రధన గ్రామాలను మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి మరియు పారిశుధ్య కార్యక్రమాలపై సమగ్ర స్థాయిని పరిశీలన నిర్వహించారు. ముఖ్యంగా పల్లె ప్రకృతి వనం, నర్సరీలో మొక్కల పెంపకం విధానం, సెగ్రిగేషన్ షెడ్‌లో వ్యర్థాల నిర్వహణ విధానాలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామ స్థాయి అధికారులకు సూచించారు. గ్రామ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుధ్య పరిస్థితులు మరియు మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే గ్రామ అంతర్గత రహదారులు మరియు మురుగు కాలువల పరిస్థితిని పరిశీలించి వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో మంచి నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలని, ఎక్కడైనా నిల్వ నీరు ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోజువారీ కార్యకలాపాల రిజిస్టర్‌ను పరిశీలిస్తూ, ప్రతి కార్యక్రమం నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం అమలు అవుతుందో లేదో పరిశీలించారు. నమోదు విధానం పారదర్శకంగా, సమగ్రంగా ఉండాలని, పనుల పురోగతిని ప్రతిరోజూ నమోదు చేయాలని సూచించారు. ప్రతి విభాగం అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే విధంగా కార్యక్రమాలను అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. శ్రీకాంత్, మండల పంచాయతీ అధికారి లక్పతి నాయక్, ఎఈ మిషన్ భగీరథ ప్రణీత్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సొల్లు రంగమ్మ, మెరిగే భారతమ్మగోపాల్, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, తడిసిన జ్యోతి ప్రదీప్ మరియు ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పుట్‌పాత్ ఆక్రమణలపై కాప్రా మున్సిపాలిటీ కొరడా..

## - సర్కిల్ పరిధిలో భారీగా తొలగింపులు..




**కాప్రా, మార్చి 31 (ప్రజా జ్యోతి)** మేడ్చల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ పరిధి కాప్రా సర్కిల్ లో పుట్‌పాత్ ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఏ.ఎస్.రావు నగర్, కాప్రా డివిజన్ పరిధిలోని రాధిక--దమ్మాయిగూడ ప్రధాన రహదారి వెంబడి అక్రమంగా ఆక్రమించిన పుట్‌పాత్ ఎంక్రోచ్‌మెంట్‌లను అధికారులు భారీగా తొలగించారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆదేశాల మేరకు టీపీఎస్ తుల్జాసింగ్ ఆధ్వర్యంలో ఈ డ్రైవ్ నిర్వహించారు. జేసీబీ యంత్రాల సహాయంతో సిమెంట్ దిమ్మెలు, సైన్ బోర్డులు, ఇనుప చువ్వలు, గ్రిల్స్ వంటి నిర్మాణాలను తొలగించారు. పుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులను భారీగా మోహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మున్ముందు కూడా ఆక్రమణలపై నిరంతరంగా చర్యలు కొనసాగుతాయని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, ఏ సి పి కృష్ణమూర్తి, సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్, చైర్మన్ రమేష్, ఎన్ఫోర్స్మెంట్ టీం రాజ్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడి.. 18 మేకలు మృతి

## - రూ.2 లక్షల నష్టం.. బాధితుడిని ఆదుకోవాలి
## - కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ

**చేవెళ్ల మార్చి 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో వీధి కుక్కల దాడితో మేకల మందలో తీవ్ర నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన కంకంటి శ్రీశైలంకు చెందిన మేకల షెడ్‌లోకి రాత్రి కుక్కలు దూరి 22 మేకలు, పిల్లలను దాడి చేశాయి. ఇందులో 18 మేకలు మృతి చెందగా, మిగతావి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ ఘటనలో సుమారు రూ. 2 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితుడు శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన కోరారు. సమాచారం అందుకున్న మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని సిబ్బందితో గాయపడిన మేకలకు చికిత్స అందించి, రేబీస్ నివారణ టీకాలు వేశారు. ఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. మున్సిపల్ కౌన్సిలర్ మీనా క్షి సత్యనారాయణ మాట్లాడుతూ.. వీధి కుక్కల దాడిలో మేకలు మృతి చెందడం బాధాకరమని, ప్రభుత్వం వెంటనే బాధితుడిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# అసంపూర్తి ఇండ్ల నిర్మాణానికి సిమెంట్ పంపిణీ



**తలకొండపల్లి మార్చి31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో అసంపూర్తి ఉన్న నిరుపేద ఇండ్ల నిర్మాణానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మలే రవీందర్ రెడ్డి సహకారంతో..అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణంలో భాగంగా మార్చ యాదమ్మా,చినుకుంట్ల అలివేలు,కొట్ర లక్ష్మయ్య ఇండ్లకు కావలసిన సిమెంటను గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మలే రామచద్రారెడ్డి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ మాట్లాడుతూ...ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని గ్రామంలోని నిరుపేదలకు తమదైన శైలిలో సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్,వెంకట్రాజీ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బండి రఘుపతి వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్,అంజమ్మ,శారదా,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోస్కె శ్రీశైలం నాయకులు పెంటయ్య,శ్యామ్ లాల్,వెంకటయ్య,యాదగిరి,నరేష్,శివ,ప్రశాంత్, కుమార్,యాదయ్య ,నర్సింహా,లక్ష్మయ్య,రాములు,చెన్నయ్య తదితరులున్నారు.

# కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆస్పత్రిలో దారుణం

**మహిళా వాష్‌రూమ్ ఫ్లష్ ట్యాంకులో నవజాత శిశువు మృతదేహం లభ్యం**

**శుభ్రం చేయడానికి వెళ్లిన ఆయాకు కనిపించిన మగ శిశువు మృతదేహం**

**ప్రసవం అనంతరం శిశువును ఫ్లష్ ట్యాంకులో పడేసిన గుర్తుతెలియని మహిళ**

**ఘటనా స్థలానికి చేరుకున్న కుకట్‌పల్లి పోలీసులు**

**సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితురాలి కోసం గాలిస్తున్న పోలీసులు**



**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి రాందేవ్ రావు ఆస్పత్రిలో మహిళా వాష్‌రూమ్ ఫ్లష్ ట్యాంకులో నవజాత శిశువు మృతదేహం లభ్యం ఆయన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నరసమ్మ అనే ఆయామ్మ రామ్‌దేవ్ రావు ఆసుపత్రిలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఓపీడీ మహిళల వాష్‌రూమ్‌లోని ఫ్లష్ ట్యాంక్‌లో ఒక నవజాత మగ శిశువు మృతదేహాన్ని కనుగొన్నారు. ఈ సమాచారం అందిన వెంటనే, ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు తెలియజేశారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, ఇండియన్ టాయిలెట్ ఫ్లష్ ట్యాంక్‌లో నవజాత మగ శిశువు మృతదేహాన్ని కనుగొన్నారు. గుర్తు తెలియని మహిళ ఈ మగ శిశువుకు జన్మనిచ్చి, జననాన్ని దాచిపెట్టి, శిశువును వదిలివేసిందని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం పరీక్ష కోసం తరలించారు. గుర్తు తెలియని మహిళను గుర్తించి, మరణానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకోవడానికి సి సి టీవీ ఫోటోల ద్వారా నిందితురాల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# యెన్కెపల్లి మున్సిపల్ సిబ్బందికి సేఫ్టీ కిట్స్ పంపిణీ

**- చైర్మన్ సోనియా దర్శన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**- యెన్కెపల్లి కౌన్సిలర్లు మహేష్, ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు**

**- కమిషనర్ జాకీర్ అహ్మద్ ప్రత్యేక హాజరు**



**మొయినాబాద్, మార్చి 31( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ సిబ్బందికి సేఫ్టీ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, యెన్కెపల్లిపరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్, 11వ వార్డ్ కౌన్సిలర్ మద్యపాగు మహేష్, 9వ వార్డ్ కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ (స్పెషల్ ఆఫీసర్) ప్రత్యేకంగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మున్సిపల్ సిబ్బంది రోజువారీ విధుల్లో అనేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున, వారి ఆరోగ్యం మరియు భద్రత కోసం సేఫ్టీ కిట్స్ అందజేయడం అవసరమని అధికారులు తెలిపారు. ఈ కిట్స్‌లో గ్లవ్స్, మాస్కులు, రక్షణ షూస్, ఇతర భద్రతా పరికరాలు ఉన్నాయి. ఇవి సిబ్బందికి విధుల నిర్వహణలో రక్షణగా ఉపయోగపడతాయి.ఈ సందర్భంగా చైర్మన్ సోనియా దర్శన్ మాట్లాడుతూ ....మున్సిపల్ సిబ్బంది పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గౌరవిస్తూ ఈ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వారి ఆరోగ్యం కాపాడటం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ పేర్కొన్నా రు.కౌన్సిలర్లు ప్రభాకర్ యాదవ్, మద్యపాగు మహేష్ మాట్లాడుతూ ....సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారని అభినందించారు. కమిషనర్ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ.. సిబ్బంది భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించ ాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సనిటేషన్ వార్డ్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, అహ్మద్ , ఈ కార్యక్రమం ద్వారా సిబ్బందిలో ఉత్సాహం పెరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రేపటి నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి

**- ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి**

**-ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**శామీర్ పేట్, కలెక్టరేట్, మార్చి 31,(ప్రజాజ్యోతి)** ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రేపటి నుంచి (ఏప్రిల్ 2) రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామ సభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలన్నారు.ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.



# తల్లి జ్ఞాపకార్థం అనాథలకు అన్నదానం

**- సమాజానికి సేవే నా బాధ్యత**

**- పోతురాజు మల్లేష్**

**చేవెళ్ల మార్చి 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ దామరగిద్ద వార్డుకు చెందిన పోతురాజు మల్లేష్ తన తల్లి సత్యమ్మ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం చేపట్టారు. మంగళవారం శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలోని వాల్మీకి గురుకులం ఆశ్రమంలో అనాథ పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. సమాజానికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని మల్లేష్ తెలిపారు. ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆయన చెప్పారు. ఆశ్రమ నిర్వాహకుడు నాయుడు మల్లేష్ కుటుంబం సేవాభావాన్ని కొనియాడారు.



# హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 నిర్వహణ



**శేరిలింగంపల్లి, మార్చి 31 (ప్రజాజ్యోతి):** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇనిస్టిట్యూట్‌లో రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026ను నిర్వహించారు.తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 150 మంది పోటీదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కేంద్ర బడ్జెట్ 2026, వికసిత్ భారత్-2047 దిశగా యువతకు మార్గాన్ని బలోపేతం చేయటం ఇతివృత్తంపై పోటీదారులు చర్చించి.. అభిప్రాయాలను, విధానపరమైన సూచనలను పంచుకున్నారు.సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. విద్యాభ్యాసంతో పాటు నైపుణ్యాభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఉపాధి అవకాశాలు లేవని పరిస్థితులకు అనుగుణంగా మార్పు, ఆవిష్కరణ, పని నైపుణ్యంపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అన్నుమన్ ప్రసాద్ దాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోటీదారులను ఉద్దేశించి ప్రసంగించారు.దేశ నిర్మాణ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్య ప్రాముఖ్యతను స్పష్టం చేశారు.విజేతల ప?రకటనతో ఈ పోటీలు ముగిశాయి. ప్రథమ స్థానం- టి.నిఖిత, హైదరాబాద్, ద్వితీయ స్థానం కె. అఖిల,ఖమ్మం, తృతీయ స్థానం జె. ప్రగతి, జగిత్యాల విజేతలుగా నిలిచారు.వీళ్లు భారత పార్లమెంటులో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, మీడియా, కమ్యూనికేషన్ అధికారిణి వర్గంతి గాయత్రి, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఈఎఫ్ఎల్‌యూ) అసోసియేట్ ప్రొఫెసర్ రాజారాం, సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.ఎన్. జగన్ జ్యూరీ ప్యానెల్ సభ్యులుగా ఉన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా యూత్ అధికారి టి. ఇసయ్య నిర్వహించారు.మై భారత్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# లబ్ధిదారులకు (సీఎంర్ఫ్ ) చెక్కులు అందజేసిన కొలన్  హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 31(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారుకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి  సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి  రాష్ట్ర మంత్రివర్యులు  దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంర్ఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసులు విజయ ఏనుగుల  రూ.19,000/-బాచుపల్లి వాసులు, వాసుదేవ రెడ్డి పోలీస్  రూ. 60,000/- , రాజేశ్వర్ రెడ్డి అడ్డు  రూ. 60,000/- , పోచారం కీర్తి  రూ. 44,500/- సూరారం వాసులు యలం వినోదా  రూ. 60,000/-. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో  130 డివిజన్ అధ్యక్షులు సోమన్నశ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిశ్రీనివాస్,  సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి,  సీత రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మూడు లక్షల యాభై వేల రూపాయల(3,50,000) సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్   కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 31(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రఫియా బేగం, కోటిరెడ్డి, గుడిపల్లి శిరీష, సుబ్బారావు, లలిత, గుత్తి నాగభూషణం గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి  తన నివాసం వద్ద మూడు లక్షల యాభై వేల  రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో  ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు..ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు మరియు శోభాయాత్రలకు సంబంధించిన



ఆహ్వాన పత్రికలను కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్  అందజేసి ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, మోటె శ్రీనివాస్ యాదవ్, గుమస్తా మధుసూదన్, సుజాత, సుధాకర్, మరియు జహంగీర్, రఘు గౌడ్, బురాన్, బాల్ రెడ్డి మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# అనునిత్యం ప్రజా శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం :

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 31(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే  నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్  కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.



# శ్రీ చిలుకూరి బాలాజీ కళ్యాణోత్సవంలో ఘన వేడుకలు

**- స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ**

**- 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్**



**మొయినాబాద్, మార్చి 31( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చిలుకూరి బాలాజీ స్వామివారి కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్, 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్, 19వ వార్డ్ కౌన్సిలర్ కళ్లెంల జగపతి, 20వ వార్డ్ కౌన్సిలర్ గునుగుర్తి శిరీష కిరణ్, 21వ వార్డ్ కౌన్సిలర్ గౌర అనసూయ నరసింహ పాల్గొన్నారు.భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిస్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామ పెద్దలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా  రాంమచందర్ ముదిరాజ్....మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్ర మా లు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో  మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల సేవలకు సెల్యూట్ :  - సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్





**శేరిలింగంపల్లి, మార్చ్ 31 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో  మంగళవారం(31.03.2026) నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందిని  సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీపీ, రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.పదవీ విరమణ పొందిన వారిలో ఎస్ఐ కె. యాదయ్య (నందిగామ పోలీస్ స్టేషన్), ఎస్ఐ డి. చంద్రశేఖర్ (బాచుపల్లి పోలీస్ స్టేషన్), ఆర్ఎస్ఐ హెచ్. బాలకిషన్(సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్),  ఏఆర్ఎస్ఐ పి. విష్ణు వర్ధన్ రెడ్డి(సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్), ఏఆర్‌హెచ్‌సీ పి. ధర్మరావు (సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్) ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్నారు .సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, పోలీసు సేవ అనేది సాధారణ ఉద్యోగం కాకుండా సమాజానికి అంకితభావంతో చేసే బాధ్యత అని తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది తమ సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రజల భద్రత కోసం వారు చేసిన కృషి, త్యాగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.అదేవిధంగా, పోలీసు అధికారుల విజయాల వెనుక వారి కుటుంబ సభ్యుల సహకారం  మరువలేనిదని అన్నారు. విధుల్లో ఉన్నప్పుడు కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుని అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రిటైర్మెంట్ అనంతరం వారు కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో సుఖశాంతులు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ వెంకట్ రెడ్డి,ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి



**శామీర్ పేట్, కలెక్టరేట్, మార్చి 31,(ప్రజాజ్యోతి)** మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎల్. సుగుణ బాయి వ ం ం గ ళ వా ం ం తెలిపారు.జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్ కార్డులలో నమోదైన 22,17,063 లబ్దిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నా రు.జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్దిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయన్నారు.లబ్దిదారులు (నేటి నుండీ) ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు మరియు ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని సులభంగా పొందాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను పారదం ్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయన్నారు.ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్ళ లేదా ఇతర సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత అధికా రులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అమెజాన్ ఉద్యోగి అదృశ్యం



**బోయిన్‌పల్లి, మార్చి 31.(ప్రజా జ్యోతి):**న్యూ బోయిన్‌పల్లి చిన్నతోకట్ట ప్రాంతానికి చెందిన తిరుపతి నరసింహ గురుదత్త (34) సోమవారం ఉదయం నుండి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన ప్రైవేట్ ఉద్యోగిగా అమెజాన్ సంస్థలో పనిచేస్తున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన అనంతరం తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బోయిన్‌పల్లి పోలీ సులను ఆశ్రయించారు.గురుదత్త ఎత్తు సుమారు 5 అడుగులు 8 అంగుళాలు, గోధుమ వర్ణం, నలుపు జుట్టు, నలుపు కళ్లతో ఉంటాడు. మిస్సింగ్ అయిన సమయంలో బ్లూ కలర్ షర్ట్, లైట్ బ్లూ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు.ఈ వ్యక్తి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన పక్షంలో బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ -- 8712660290 లేదా కుటుంబ సభ్యులు 9030179691 నంబ ర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చేవెళ్ల మార్చి 31(ప్రజా జ్యోతి):** అకాల మరణం పొందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలుస్తూ పూర్వ విద్యార్థి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. అల్లావాడ గ్రామానికి చెందిన శివగాళ్ల యాదయ్య ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందగా, విషయం తెలిసిన 2011--12 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు కుటుంబానికి సహాయం చేయాలని ముందుకు వచ్చారు. మిత్రులు కలసి రూ.12,500 సేకరించి మంగళవారం దశదినకర్మ సందర్భంగా మృతుడి తల్లి నీలమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దళితమిత్ర యువజన సంఘం గ్రామ ఇంచార్జ్ శివగాళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పానుగంటి ప్రవీణ్, శివగాళ్ల యాదయ్య కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అల్లావాడ గ్రామ 5వ వార్డు సభ్యుడు శివగాళ్ల సత్యానందం పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికుల భద్రతే లక్ష్యం: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

**శేరిలింగంపల్లి,మార్చ్ 31 (ప్రజాజ్యోతి):**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు భీమాపై అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కొల్లూరు, నార్సింగి, గచ్చిబౌలి ప్రాంతాలకు చెందిన నిర్మాణ కార్మికుల ప్రతినిధి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లేబర్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రావిడెంట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి,కార్మికుల చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలు,ఇన్సూరెన్స్ ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రాణహానిని అరికట్టవచ్చని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ....మహిళలు, చిన్నారుల విషయంలో లేదా ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపులో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో స్పష్టమైన నిబంధనలు, భద్రత చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పేర్కొన్నారు.అదేవిధంగా,గంజాయి వంటి మాదకద్రవ్యాలపై లేబర్ క్యాంపుల్లో తరచూ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు లేదా కేసులు జరిగినప్పుడు బాధితులతో సానుభూతితో వ్యవహరించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులకు కనీస వసతి సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు.కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రమాద బీమా, ఆరోగ్య పరీక్షా శిబిరాలు నిర్వహించి వారి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...కార్మికుల సంక్షేమం, భద్రత మరియు చట్టపరమైన నిబంధనల అమలుపై పలు కీలక సూచనలు చేశారు.కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించడం,ఆరోగ్య,భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు.కార్మికుల జీతాలు సమయానికి చెల్లించడం, కనీస వేతనాలు అమలు చేయడం,ఇన్సూరెన్స్ సదుపాయాలు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రమాదాల సమయంలో వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్మిక చట్టాలను పూర్తిగా అమలు చేసి,ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు.అలాగే పరిశ్రమలు,లేబర్ క్యాంపుల్లో సీసీ కెమెరాలు, యాక్సెస్ కంట్రోల్ వంటి భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని,కార్మికులకు సేఫ్టీ ట్రైనింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు.అదనంగా, లేబర్ క్యాంపుల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయడం, ప్రతి కార్మికుడి పూర్తి వివరాలను నమోదు చేసి భద్రపరచడం అవసరమని పేర్కొన్నారు. కార్మికులు పనికి వెళ్లే సమయంలో వారి పిల్లల కోసం స్టడీ సౌకర్యాలు కల్పించి, అవసరమైన మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.లేబర్ క్యాంపుల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు





బాధ్యతాయుతంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ... పనిచేసే ప్రదేశాల్లో కార్మికుల హక్కులు, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల పూర్తి వివరాలు సేకరించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు తప్పనిసరిగా చెల్లించడంతో పాటు, అదనపు పని చేస్తే ఓవర్‌టైం వేతనం ఇవ్వాలని చెప్పారు. ప్రతి కార్మికుడి ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేసి, ప్రమాదాలు జరిగినప్పుడు వారికి సహాయం అందేలా చూడాలని తెలిపారు.అలాగే అన్ని కార్మికుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, రెగ్యులర్,తాత్కాలిక కార్మికుల వివరాలు కూడా తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ నియమాలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు వెంటనే సహాయం అందేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.సిఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ... నిబంధనలు పాటించని నిర్మాణ సైట్లపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు.కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని సూచించారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలని, లేకపోతే కార్మికులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, శేర్లింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్, శేర్లింగంపల్లి అడిషనల్ డీసీపీ ఎం. ఉదయ్ రెడ్డి, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ దుర్గాప్రసాద్, పీఎఫ్ కమిషనర్ మనోజ్ కుమార్, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిఎంసి డిప్యూటీ కమిషనర్లు కృష్ణమోహన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్‌లో ప్రజలకు రాగి అంబలి పంపిణీ



**తలకొండపల్లి మార్చి31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఇటీవల చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రం వద్ద గ్రామానికి చెందిన అవ్వరి మహేష్ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వేసవి కాలంల ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజీగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,వార్డు సభ్యులు గోదా శ్రీ రామ్,సుభాన్,అయిల్ సాయి కుమార్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్, ఆరిఫ్,చిం తకాయల రాము,ఆయిల్ రాఘవేందర్ గౌడ్,చంద్ర శేఖర్,మహేష ్,పవన్, మణికంఠ,రవిగౌడ్,సుధాకర్,షఫీ,నరేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి మంచిదో కాదో తెలిపే లేబుల్ గుర్తులు

**అమీర్ పేట్,మార్చి31(ప్రజాజ్యోతి)** : గోద్రెజ్ యమ్మీస్ విడుదల చేసిన స్టైమ్ 2.0 నివేదిక ప్రకారం, 85 శాతం మంది భారతీయులకు అసలు ఐక్యూఎఫ్ అంటే ఏమిటో తెలియదని ప్రతినిధులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యూఎఫ్ అంటే ప్రతి ముక్కను విడివిడిగా మరియు చాలా వేగంగా గడ్డకట్టించడం (ఫ్రీజింగ్). దీనివల్ల ఆహార పదార్థాలు ఒకదానికొకటి అతుక్కోవు, వాటిలోని తేమ పోదు మరియు వండేటప్పుడు మెత్తగా అయిపోవు. గోద్రెజ్ యమ్మీస్ తన అన్ని ఉత్పత్తుల కోసం ఈ ఐక్యూఎఫ్ పద్ధతినే ఉపయోగిస్తుందన్నారు. దీనివల్ల ఫ్రీజర్ నుండి తీసిన ప్రతి ముక్క అసలు ఆకారాన్ని కోల్పోకుండా, సమంగా ఉడుకుతుందన్నారు. ఆహార పదార్థాల ప్యాకెట్ల మీద ఉండే కొన్ని చిన్న సంక్షిప్త పదాలు ఆ ఆహారం ఎంత నాణ్యమైనదో, ఎంత తాజాగా ఉందో, మీ దగ్గరకు చేరే ముందు దానిని ఎలా నిల్వ చేశారో స్పష్టంగా చెబుతాయన్నారు. ఐక్యూఎఫ్‌తో పాటు మీరు తప్పనిసరిగా గమనించాల్సిన మరికొన్ని ముఖ్యమైన లేబుల్ గుర్తులు ఉన్నాయన్నారు. మీరు స్నాక్స్ నుండి నిత్యావసరాల వరకు ఏది ఎంచుకున్నా, బీబీఈ ని చెక్ చేయడం వల్ల గడువు ముగియడానికి దగ్గరగా ఉన్న వస్తువులను పక్కన పెట్టవచ్చు. ఇక అనేది జ్యూస్‌లు, డిప్స్, రెడీ-టు-ఈట్ మీల్స్ మరియు త్వరగా పాడయ్యే ఇతర ఆహార పదార్థాల కోసం ఉపయోగించే ఒక పద్ధతి అని అన్నారు.



# శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న చిర్రా రవీందర్ యాదవ్

**-పవిత్ర తిరుమల క్షేత్రంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు**
**- అనంతరం శ్రీవారి సేవలో పాల్గొన్న చిర్రా రవీందర్ యాదవ్**
**- చిర్రా రవీందర్ యాదవ్ కి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు**
**- శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాము**
**-ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి, మార్చ్ 31 (ప్రజాజ్యోతి):**తిరుమల గిరిపై కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పవిత్ర తిరుమల క్షేత్రంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ కి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమల నుంచి చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాదించాలి అని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ లో జరగనున్న ఎన్నికల్లోను పార్టీ విజయం సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాము అని ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# మార్తాండ్ నగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్ షార్ట్యూట్ అయ్యి అగ్ని ప్రమాదం సంభవించింది

**-తక్షణమే స్పందించిన కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్**



**శేరిలింగంపల్లి,మార్చ్ 31( ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్‌లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి స్థానికులను భయాందోళనకు గురిచేశాయి.ఈ ప్రమాదంలో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో నిలిపి ఉంచిన ఒక ట్రాన్స్‌పోర్ట్ ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు (బైకులు) పూర్తిగా దగ్ధమయ్యాయి. అంతేకాకుండా, మంటల వేడికి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆనుకుని ఉన్న రెండు భవనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ప్రాణనష్టం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే ఆయన యుద్ధప్రాతిపదికన స్పందించి సంబంధిత పోలీస్ అధికారులతో,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి ప్రమాద తీవ్రతను వివరించారు. అగ్నిమాపక దళం అయిన ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులకు ఫోన్ చేసి,వెంటనే అగ్నిమాపక యంత్రాలను సంఘటనా స్థలానికి పంపాలని కోరారు.హమీద్ పటేల్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని హమీద్ పటేల్ అధికారులను కోరారు.విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి, త్వరితగతిన ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేపట్టి, విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించాలని ఆయన కోరారు. స్థానిక నేత హమీద్ పటేల్ సకాలంలో స్పందించి అధికారులను సమన్వయం చేయడం పట్ల మార్తాండ్ నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్ల సీఎం రిలీఫ్ ఫండ్ గలత్ సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ ఫైర్

**- లబ్ధిదారులకు అందాల్సిన నిధులు ఎక్కడ..? ప్రజల్లో ఆగ్రహం**



**మోమిన్ పేట్ మార్చి 31 ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట్ మండలం కోల్కొంద గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డి కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సంబంధిత కార్యాలయాల్లో కనిపించకపోవడం కలకలం రేపుతోంది. ఈ చెక్కు కోసం బాధితుడు మోమిన్‌పేట్ మండల ఎమ్మార్వో కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయాలను పలుమార్లు సంప్రదించినప్పటికీ, ఎటువంటి స్పష్టమైన సమాచారం లేదా స్పందన లభించకపోవడంతో చివరికి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ ఘటనపై కోల్కొంద గ్రామ సర్పంచ్ మరియు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చేరకపోవడం, అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు."ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరకుండా కార్యాలయాల్లోనే నిలిచిపోవడం ఎంతవరకు సమంజసం? బాధితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడటం ఎందుకు?" అని ఆమె ప్రశ్నించారు.ఈ విషయమై బాధితుడితో కలిసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా డిపిఓ కార్యాలయం, ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, చెక్కును వెంటనే లబ్ధిదారుడికి అందించాలని ఆమె డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే, మార్చి 29న ఆదివారం రోజు సంబంధిత అధికారులు లేకుండానే, అధికార పార్టీ నాయకులు మండల పరిషత్ ఆవరణలో సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకుండా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఆమె కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా ఉండాలంటే, ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పారిశుధ్య పనులు సమర్థంగా అమలు చేయాలి

**- ప్రత్యేక అధికారి పద్మావతి**



**చేవెళ్ల, మార్చి 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్లక్ష్యం లేకుండా సమర్థవంతంగా అమలు చేయాలని ప్రత్యేక అధికారి శ్రీమతి పద్మావతి (ఈడీ, ఎస్సీ కార్పొరేషన్) ఆదేశించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం చేవెళ్ల మున్సిపాలిటీని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తో కలిసి శానిటేషన్, అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, వాటర్ ట్యాంకులు, పారిశుధ్య కార్యక్రమాల అమలు తీరును ప్రత్యక్షంగా తనిఖీ చేసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. చెత్త నిర్వహణలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని, శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొయినాబాద్ సీఐ మల్లికార్జున రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అప్పారెడ్డి గూడ ఉప్పల్ సర్పంచ్ ఎర్ర గణేష్



**మొయినాబాద్, మార్చి 31( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రెడ్డిని అప్పారెడ్డి గూడ గ్రామ నాయకులు మర్యాద పూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అప్పారెడ్డి గూడ ఉప సర్పంచ్ ఎర్ర గణేష్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి సీఐను అభినం దించారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు సభ్యులు ఎర్ర మహేష్, ఎర్ర సునీల్ క ు మార్, ఎర్ర చంద్రశేఖర్, కావలి ఉద య్ కుమార్ పాల్గొన్నారు. వారు సీఐతో సమావేశమై గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల అంశాలపై చర్చించారు,సీఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సహకారం ఉంటేనే శాంతి భద్రతలు మెరుగ్గా కొనసాగుతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగి, పరస్పర సహకారంతో గ్రామాభివృద్ధి సాధ్యమని నాయకులు అభిప్రాయపడ్డారు.

# ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో పేదింటి ఆడపిల్ల వివాహానికి చేయూత




**తలకొండపల్లి మార్చి31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గెలవమ్మ పెద్ద కూతురు అంజలి వివాహానికి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో చేయూత నివ్వడం జరిగింది.ముదిరాజ్ సొసైటీ తరుపున అందరూ సమష్టిగా రూ. అందజేసి రూ.15 వేల రూపాయలు మంగళవారం గెలవమ్మకు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.గ్రామంలోని ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి ముదిరాజ్ సొసైటీ తరుపున తరుపున అండగా ఉంటామని సంఘం అధ్యక్షులు చిల్కం బిక్షపతి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి అంజనేయులు,ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు సప్పిడి పాండు,హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ జానయ్య,శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ తిక్కల యాదయ్య,నాయకులు తిరుపతి రెడ్డి,విట్టల్,చిల్కం పకీర,చిల్కం శేఖర్,రొయ్యల మహేష్,రొయ్యల రమేష్,సప్పిడి శివ,మల్లేష్,మహేష్,అంజనేయులు తదితరులున్నారు.

## బషీరాబాద్ తై బజార్ వేలం రూ 6,22 వేల 700 కు తొల్లి మాదాజీ





**బషీరాబాద్ మార్చి 31 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం రోజు సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ అధ్యక్షతన, ఎంపీడీవో సంపత్ కుమార్, పాలకవర్గం, గ్రామ ప్రజలు, అధికారుల సమక్షంలో 2026- 27 సంవత్సరం తై బజార్ (వారాంతపు సంత) వేలం నిర్వహించారు ఈ వేలంలో మహమ్మద్ ఇసాక్, తొల్లి మాదాజీ, మంజు హామద్ ,మహమ్మద్ మాజద్అలీ, నలుగురు వేలంలో నువ్వా నేనా అన్నట్టు పోటీ పడగా తొల్లి మాదాజీ రూ 6,22,700కు అత్యధిక బీట్‌తో తై బజార్ హక్కులను కైవసం చేసుకోవడం జరిగింది.త్తై బజార్ కైవసం చేసుకున్న తొల్లి మాదాజీ ముందుగా 1,50,000 రూపాయలు గ్రామపంచాయతీకి చెల్లించాలని నిర్ణయించడం జరిగి ంది, గత సంవత్సరం త్తైబజార్ సుమారు నాలుగు లక్షల 50 వేలు మాత్రమే వేలంలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం రెండు లక్షల పైన గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందని పంచాయతీ పాలకవర్గం సంతోష వ్యక్తం చేశారు, ఇట్టి వేలంలోత్తైబజార్ ను కైవాసం చేసుకున్న తొల్లి మాదాజీకి గ్రామ సర్పంచ్, పాలక వర్గం, అధికారులు, గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర˘మంలో ఉప సర్పంచ్ రజాక్, గ్రామ కార్యదర్శి నర్సింహులు గౌడ్, పాలకవర్గం వార్డ్ మెంబర్స్ సాబన్న, మహిళలు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలోనే మరపురాని ఘటం

**-ఘనంగా మండల విద్యాధికారి పదవి విరమణ వేడుకలు**

**-సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారు**

**-అభినందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు మార్చ్ 31 ప్రజా జ్యోతి :-** మండల విద్యాధికారిగా సుదీర్ఘ కాలం పాటు చెవులందించి నేడు పదవి విరమణ పొందడం చారిత్రాత్మకమని తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందించారు. మంగళవారం రోజు తాండూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల, పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోల సమావేశానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటయ్య గౌడ్ ఉపాధ్యాయుడిగా,ఎంఈఓగా సుదీర్ఘకా లం పాటు తాండూర్ ప్రాంతంలో సేవాలందించి విద్య అభివృద్ధి కోసం సేవ చేసి ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నతికీ కృషి చేయడం అభినందనీయమ న్నారు. అదే విధంగా విద్యా రంగ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీ యమని కొనియాడారు,విధి నిర్వహ ణలో వెంకటయ్య అంకిత భావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారుపదవి విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలు అందిం చాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మండల విద్యాధికారి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, తాండూరు మర్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, మహిపాల్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్స్, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు..

## టియుడబ్ల్యూజే (హెచ్ 143) కి తిరుగులేదు, ఎవరు పోటీ రారు

**- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్**

**- ఇబ్రహీం పట్నం నియోజకవర్గం తెంజు నూతన అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్**

**- ఇబ్రహీం పట్నం నియోజకవర్గం టీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్**




**శేరిలింగంపల్లి,మార్చి31 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైష్ణవి గార్డెన్ లో టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్ లు హాజరయ్యారు. ముందుగా నియోజకవర్గ తెంజు నూతన అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్ ను, టీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు అప్పుడున్నటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలంగాణ లోని అప్పటి 10 జిల్లాలలో రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి టియుడబ్ల్యూజే జర్నలిస్టుల పాత్రని నెంబర్ వన్ స్థానం ఉందని, అప్పటి మొదటి ప్రభుత్వం కేసీఆర్ యొక్క ప్రభుత్వపాలకులని కొద్దిసేపు పక్క పెడితే మన హక్కుగా మనం ఒక ట్రేడ్ యూనియన్ విధానంలో మనకు ఉన్నటువంటి పరిధిలో పోరాటం చేసి ఆ ప్రభుత్వం మీద స్నేహపూర్వకమైనటువంటి సంప్రదింపులు కావచ్చు, లేదంటే తేడా వచ్చినప్పుడు కేసీఆర్ యొక్క ప్రభుత్వంలో కూడా తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులు ఉవ్వెత్తున ఉద్యమానికి రెడీ అవుతున్నామని చెప్పేసి ఒక ఆందోళన కార్యక్రమం తీసుకుంటే 24 గంటలలో హక్కుల సాధన కోసం మన యూనియన్ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించింది. మన యూనియన్ మొదటి నుంచి కూడా పోరాటం కొనసాగిస్తూ వచ్చింది. జర్నలిస్ట్ ల కుటుంబాలు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని పొందారు. ఈ విషయం ఇతర యూనియన్ వాళ్లు మననం చేసుకోవాలి అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రింట్ మీడియాలో కూడా కేటగిరి వంతుగ,పెద్ద పేపర్ లేదంటే,చిన్న చానెల్ అని విభజన చేసి సర్కులేషన్ ను బట్టి దాని యొక్క విధానాన్ని,విధివిధానాలు పర్ఫెక్ట్ గా ఉన్న వాటికి అప్పుడున్నటువంటి అక్రిడేషన్ కమిటీ చైర్మన్ అల్లం నారాయణ కృషి చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వాళ్ళ యొక్క పత్రికలకు, వారి యొక్క ఛానల్ లకు రేటింగ్ పెంచుకుంటున్నారు ఇప్పుడు ఉన్నటువంటి మీడియా అకాడమీ నాయకులు.రాజ్యాంగబద్ధమైనటువంటి హోదాలో బాధ్యత కలిగినటువంటి ఒక నాయకుడు ఒక యూనియన్ నాయకులమని చెప్పుకుంటూ తన యూనియన్ నాయకులను పక్కన కూర్చోబెట్టుకుని తన స్వప్రయోజనాలకు ఇచ్చేటువంటి ప్రాధాన్యత జర్నలిస్టు నాయకునిగా మీడియాకు చైర్మన్ గా ఈ ప్రభుత్వంలో కీలకమైనటువంటి ఒక క్యాబినెట్ హోదాలో ఉన్నటువంటి నాయకుడిగా మీరు ఏం చేశారో చెప్పండి అన్నారు. అల్లం నారాయణ టియుడబ్ల్యూ యూనియన్ వలన జర్నలిస్టులకు ప్రాధాన్యత వచ్చిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధులు ఇవ్వాల్సిందె అని ప్రభుత్వానికి చెప్తే మొట్టమొదటి ప్రభుత్వం 100 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రకటన చేసి 42 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించిన చరిత్ర ఈ యూనియన్ ది అని అన్నారు. 250 జీఓకు వ్యతిరేకంగా డిసెంబర్ 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చి వేలాది మంది జర్నలిస్టులు రోడ్డు మీదకు వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో కలెక్టర్లకు మెమొరండం ఇస్తే తప్పని పరిస్థితుల్లో దిగి వచ్చినటువంటి ప్రభుత్వము ఐ.ఎన్.పి.ఆర్ ఏదైతే అధికారులు సమాచార శాఖ మంత్రి యొక్క ఆదేశానుసారం దిగివచ్చి ఆ జీవోను మళ్ళీ మార్పులు చేశారో అందరికీ తెలుసు అన్నారు. టీయూడబ్ల్యూజే (హెచ్ 143) కు తిరుగులేదు, మాకు పోటీ ఎవరూ లేరు, వాళ్ళు మాతో పాటు ఎవడు సాటి రాడు.మెజారిటీ జర్నలిస్టులు ఇబ్రహీంపట్నంలో మన యూనియన్ సభ్యులుగా ఉన్నారు. జర్నలిస్ట్ లకు ఏ ఆపద వచ్చిన అర్ధరాత్రి రెండు గంటలకు సమాచారం అందించిన ఎక్కడ ఆపద ఉన్నది అంటే అక్కడ వాలిపోయేటువంటి నాయకులుగా అందరిలో అందరి సంక్షేమం కోసం మన భవిష్యత్తు కోసం పనిచేయడానికి త్యాగంతో కూడుకున్నటువంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులకు మాత్రమే మన దగ్గర అవకాశం ఉంటుంది.అలాంటి ఆలోచనలు ఉన్న వ్యక్తులు ఇప్పుడు కూడా ఎవరైనా ఉంటే వెళ్ళిపోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిరుదు చందర్, జిల్లా కోశాధికారి పి.వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి పల్లె వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు రాఘవేంద్ర చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు దెంది హరికృష్ణ రెడ్డి, చెరుకూరి మహేందర్, చెరుకూరి రాజు, సీనియర్ జర్నలిస్టులు ఆర్ కే.యాదవ్, హనుమంతు సుదర్శన్, సురమోని బాబు, చెరుకూరి మల్లేష్, సంతోష్, సురేష్, వెంకటేష్, రాజు, భూ చక్రం గౌడ్, గోవర్ధన్, మహేష్ చారీ, విజేయ్, గిరి, నరేందర్ రెడ్డి, నరేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో సంతోషాన్ని నింపిన మహాలక్ష్మి పథకం

**-అత్యధికంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మహిళలు**

**-ఆర్టీసీ బస్సులో 290 కోట్ల మంది ఉచిత ప్రయాణం**

**-మహాలక్ష్మి పథకంతో ఆడపడుచులకు రూ 10 వేల కోట్ల ఆదా!**

**-ఆర్టీసీ డిఎం అభినందించిన**

**-తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





**తాండూరు మార్చ్ 31 ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లో ప్రారంభించిన మహాలక్ష్మి పథకం మహిళల్లో సంతోషాన్ని నింపిందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు తాండూరు బస్సు (డిపో) స్టేషన్ ప్రాంగణంలో డిఎం సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో దాదాపు 290 కోట్ల మంది ఉచిత ప్రయాణాలు చేసారని గుర్తు చేశారు. దీంతో ప్రతి మహిళ సంతోషించడంతోపాటు ఉచిత ప్రయాణంతో మహిళ లోకం రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్నారని చెప్పారు. ఈ శుభ సందర్భంగా మహిళామణులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని తెలిపారు.బస్సు సర్వీసులు సరిపోవడం లేదనే ఉద్దేశంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆర్టీసీతో సమన్వయం చేసి కొత్త బస్సులను ప్రవేశపెట్టి ఓనర్లను చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల అనేక నిరుపేద మహిళలకు ఎంతో లాభదాయకంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మర్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు,డీసీసీబి మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, సీనియర్ నాయకుడుకరణం పురుషోత్తం రావ్, మాజీ ప్రభాకర్ గౌడ్, పలువురు కౌన్సిలర్స్, నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు

# మేఘాలయా టు మేడిపల్లి 22 ఏళ్ల పాటు దేశ సేవ



**పరిగి, మార్చి 31 (ప్రజాజ్యోతి):** ఇరువై రెండు సంవత్సరాలు హెడ్ కానిస్టేబుల్ గా దేశ సేవ చేసి వీఆర్ఎస్ (వాలంటరీ రిటర్మెంట్ ) తీసుకొని స్వగ్రామానికి బయలు దేరడంతో కుటుంబీకులు, గ్రామస్తులు సరిలేరు నీకెవ్వరూ అంటూ ఘన స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్నారు. పరిగి డివిజన్ పూడూరు మండలం నిజాంపేట్ మేడి పల్లి గ్రామానికి నాటుపల్లి భారతమ్మ-నర్సింహారెడ్డి దంపతుల రెండవ కుమారుడు నాటుపల్లి శీధర్ 2004 రంగారెడ్డి జిల్లా నుంచి సీఆర్ పీఎఫ్ కానిస్టేబుల్ గా జాబ్ వచ్చింది. చిన్నా నాటి నుంచి దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఉన్న శీధర్ తన కల నెలవేరబోతోంది అనుకుంటూ ఉద్యోగంలో చేరేందుకు 22 ఏళ్ల క్రింత సిద్ధమయ్యాడు. కన్న తల్లి చిన్న కొడుకు మీద ప్రేమతో బరువైన హృదయంతో భారతమ్మ ఈ ఉద్యోగం ఎందుకురా ఇక్కడే ఏదైనా చూసుకో మంటూ బతిమాలింది. లేదమ్మా దేశానికి సేవ చేయాలన్న నా చిన్ననాటి ఆవ నెరవేరబోతుందంటూ భారతమ్మను బతిమాలి ఉద్యోగం చేసేందుకు కాశ్మీర్ బయలుదేరాడు. ఎముకలు కొరికే చలిలో భార్డర్ వద్ద విధులు నిర్వహిస్తూ మన దేశ జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తే ఆ కిక్కే వేరేలా ఉందంటూ వీఆర్ ఎస్ రిటర్మెంట్ పొందిన సీఆర్ పీఎప్ హెడ్ కానిస్టేబుల్ తన మనోగతాన్ని పంచుకున్నాడు. 22 ఏళ్ల పాటు దేశానికి సేవ చేసి పుట్టిని స్వగ్రామమైన నిజాపేట్ మేడిపల్లి రుణం తీర్చుకునేందుకు యూనిఫాం లేని సైనికుడిలా ఉంటానంటూ తెలియజేశాడు. ఇరువై రెండేళ్ల పాటు కాశ్మీర్, జార్ఖాండ్, ఢిల్లీ, మేఘాలయా తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించి దేశానిక సేవ చేయడం చాలా సంతృప్తిని ఇచ్చిందని తెలియజేశారు. దేశ సేవ చేసి కుటుంబీకుల చెంతకు వస్తుండటంతో తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. సీ ఆర్ పీ ఎఫ్ డీసీ ప్రొజిలాల్ చేతుల మీదురు వాలంటరీ రిటర్మింట్ సర్టిఫికెట్ తీసుకొని స్వగ్రామానికి హెడ్ కానిస్టేబుల్ శీధర్ బయలుదేరాడు.



# కల్తీ ఐస్ క్రీమ్ కేంద్రాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ దాడులు

**-పలు సామగ్రిని స్వాధీనం చేసుకున్న పోలీసులు**
**-కల్తీ వ్యాపారాలపై ప్రత్యేక నిఘా పెడతాం**
**-జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా**



**తాండూరు మార్చ్ 31 ప్రజా జ్యోతి :-** ప్రజల ఆరోగ్యానికి హాని కల్గించేల కల్తీ ఐస్ క్రీమ్స్ తయారు చేస్తున్న కేంద్రాలపై వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్సు బృందం మంగళవారం రోజు దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా ఆదేశాలతో జిల్లా టాస్క్ పరుసు బృందం తాండూరు పట్టణంలోని పలు తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించామని చెప్పారు. ఈ దాడులలో భారీగా నిల్వ ఉంచిన కల్తీ ఐస్ క్రీమ్స్‌తో పాటు, తయారీకి ఉపయోగిస్తున్న ప్రమాదకరమైన రసాయనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇట్టి తనిఖీల్లో వెలుడైన వివరాల ప్రకారం తాండూరు పట్టణానికి చెందిన మహ్మద్ అఫ్సర్ అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా, ఐస్ క్రీమ్ తయారీ చేసి విక్రయిస్తున్నాడని చెప్పారు. కల్తీ ఐస్ క్రీమ్ లో వినియోగించకూడని పారిశ్రామిక రంగులు (ఇండస్ట్రియల్ కలర్స్ ) అలాగే గడువు ముగిసిన ముడి సరుకులను వాడుతున్నట్లు గుర్తించామని వివరించారు. అక్కడ నిల్వ ఉన్న కల్తీ రసాయన సామగ్రిని సీజ్ చేశామని చెప్పారు. అదేవిధంగా, ఎస్బీఐ కాలనీకి చెందిన డి. శ్రీనివాస్ అనే వ్యక్తి సాయిపూర్ రోడ్డు మార్గంలో నిర్వహిస్తున్న 'శ్రీ నందిని ఐస్ క్రీమ్' కేంద్రంలో జరిపిన తనిఖీల్లో నాణ్యత లేని, హానికరమైన పారిశ్రామిక రంగులు (ఇండస్ట్రియల్ కలర్స్ ) గడువు ముగిసిన ముడి సరుకులను వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రంగులతో కూడిన కల్తీ ముడి సరుకుల నిల్వలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులతో పాటు కల్తీ



ముడి పదార్థాలతో కూడిన ఐస్ క్రిమ్ లను తదుపరి చర్యల నిమిత్తం తాండూరు పోలీసులకు అప్పగించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టి వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అధిక లాభాల కోసం కొంతమంది వ్యాపారులు డబ్బు సంపాదించడం కోసం ఇలాంటి కల్తీ వ్యాపారానికి తెర లేపుతున్నారని హెచ్చరించారు. ఇలాంటి కల్తీ ఐస్ క్రీమ్ లు తినడంతో చిన్నారులు, సామాన్య ప్రజల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం ద్వారా అనుమతులు లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో, ప్రమాదకరమైన రంగులు కలిపి తయారు చేసే ఇలాంటి ఐస్ క్రీమ్స్ వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని గుర్తు చేశారు . జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కల్తీ వ్యాపారాలపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై, కల్తీకి పాల్పడే వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.



# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: సర్పంచ్

**గ్రామాభివృద్ధికి అందరూ కృషి చేయాలి బెన్నూర్ సర్పంచ్ మంజుల**



**యాలాల్ మార్చి 31 ప్రజా జ్యోతి** యాలాల తాండూరు ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా బెన్నూర్ గ్రామంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో రోడ్లు, మౌలిక వసత ు ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని సర్పంచ్ మంజుల పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి చేస్తామని, ప్రతి ఒక్కరి భాగస్వా మ్యంతో గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## బీసీ కాంప్లెక్స్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తా

## -మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి



**తాండూరు మార్చ్ 31 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణంలోని బీసీ స్మశాన వాటిక ప్రాంతంలో నిర్మించిన బీసీ కాంప్లెక్స్ దుకాణా సముదాయాల నిర్వాహక ులకు త్వరలోనే నోటీసులు జారీ చేస్తారని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కాంప్లెక్స్ దుకాణా సము దాయాల కు సంబంధించిన అనుమతి పత్రాలు కానీ ఆస్తి పన్ను చెల్లించినట్లు ఏ ఒక్క పత్రాలు కూడా లేవని గుర్తు చేశారు. దుకాణ సముదాయాలను క్రమబ ద్ధీకరి ంచడంతో మున్సిపల్ శాఖకు వచ్చే ఆదాయం మరింత పెరుగుతుందని చెప్పారు. ఇకనుండి క్రమం తప్పకుండా మున్సిపల్ శాఖకు ఆస్తి పన్ను చెల్లించేలా క్రమబద్ధీకరించే ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## నేడు కొత్లాపూర్ దేవాలయ చైర్మన్ ప్రమాణస్వీకారం



**తాండూరు మార్చ్ 31 ప్రజా జ్యోతి :-** తాం డూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివా రులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన చైర్మ న్గా గ్రామానికి చెందిన పట్లోళ్ళ ప్రవీణ్ రెడ్డి, పాల కవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసనున్నా రు. ఇట్టి కా ర్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనో హర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజర ుకానున్న ట్లు దేవాలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి చెప్పారు.

# పాము బండ శ్రీ రామలింగేశ్వర స్వామికి భక్తుల భారీ విరాళాలు.

**- 95 తులాల గణపతి వెండి విగ్రహాన్ని బహుకరించిన షాద్నగర్ నివాసి**
**- 50 కిలోల ఇత్తడి గంటని బహూకరించిన అంతారం నివాసి**





**కుల్కచర్ల, మార్చి 31, (ప్రజా జ్యోతి)** సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచెర్ల శ్రీ రామలి ంగేశ్వర స్వామి దేవస్థానానికి మంగళ వారం భక్తులు భారీ కానుకలు సమర్పి ంచారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో బాల నర్సయ్య, అర్చకులు పాండు శర్మ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణానికి చెందిన శ్రీమతి శాలిని అమ ర్నాథ్ దంపతులు సుమారు 95 తులాల వెండి గణపతి తొడ ుగును స్వామివారికి విరాళంగా అందజేశారు. కుల్కచర్ల మండలం అంతా గ్రామా నికి చెందిన బాచుపల్లి శాంతిరెడ్డి దంపతులు సుమారు 50 కిలోల భారీ ఇత్తడి గంటను బహూకరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ దేవునిపై నమ్మకంతో భక్తులు భారీ కానుకలు అందజేస్తున్నారని ఇది సనాతన ధర్మానికి నిదర్శనమని తెలిపారు. ఈ మేరకు భక్తులు శ్రీ పంబండ రామలి ంగేశ్వర స్వామివారి అనుగ్రహంతో సంతోషంగా ఉన్నామని ఆ దేవుని ఆశీస్సులు మా కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, పాలక మండల సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - సర్పంచ్ బోయిని అంజలయ్య ఉప సర్పంచ్ లాల్ బహదూర్ శాస్త్రి



**కుల్కచర్ల, మార్చి 31( ప్రజా జ్యోతి).** విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ బోయిని అంజలయ్య, ఉప సర్పంచ్ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపాడు గ్రామంలో ని ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహారపు ప్రాధాన్యతను ఉపాధ్యాయులకు విద్యార్థులకు వివరించారు. నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల శారీరక మానసిక ఎదుగుదలతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్య ఎంత అవసరమో నాణ్యమైన భోజనం కూడా అంతే అవసరమని ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రమాణాలు పాటించి విద్యార్థులకు భోజనాలు వడ్డించి వారి ఉన్నతికి దోహదపడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువుపై ఆటలపై మక్కువ పెంచుకొని రాణించేందుకు అవకాశం లభిస్తుందని ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఇప్పటినుండి ఆరోగ్యపదమైన ఆహారాన్ని తీసుకోవాలని వారు విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు తమకు వట్టించే ఆహారం నాణ్యతగా లేనప్పుడు ఉపాధ్యాయులకు గాని గ్రామ పెద్దలకు గాని ఫిర్యాదు చేయవచ్చని తద్వారా మంచి ఆహారాన్ని తీసుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు స్వయంగా తయారుచేసి తీసుకువచ్చిన ఆహార పదార్థాలను వారు రుచి చూశారు. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఎంతో ఉత్తేజతులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిన్గూర్తిలో అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్య వ్యవస్థ

**-రోడ్లపైనే మురుగునీటి పరుగు**

**-స్థావరాలుగా మార్చుకున్న ఊర పందులు!**

**-రోగాల బారిన పడతామంటూ ప్రజల ఆందోళన**







**తాండూరు మార్చ్ 31 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం జిన్ గూర్తి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. రోడ్ల పైన మురుగునీరు పారడంతో ప్రజల రాకపోకలకు కూడా ఇబ్బందికరంగా మారిందని స్థానికులు చెప్తున్నారు. రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ కాలువ లేకపోవడం మూలంగా మురుగునీటి నిల్వలతో దుర్గంధం వాసన వెలువడుతుందని చెప్తున్నారు. దీంతో గ్రామంలో పందుల సంఖ్య కూడ విపరీతంగా పెరిగి స్థావరాలుగా మార్చుకున్నాయని స్థానిక ప్రజలు గుర్తు చేస్తున్నారు. దళితవాడ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది ప్రజాప్రతినిధులు పాలకులు ఏర్పాటు చేసిన సభలు సమావేశాలలో దళితవాడ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వట్టి మాటలే తప్ప చేసిందేమీ లేదని గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం బాధ్యతలు చెప్పట్టి గ్రామ సర్పంచ్ దళిత వాడ అభివృద్ధి కోసం పర్యటించిన సందర్భాలు కూడా కనిపించలేదని చెప్పారు. అంతర్గత రోడ్లు అధ్వానంగా మారిపోయిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిన పట్టించుకోరా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటేనే మాపై సానుభూతి తెలుపుతారా అంటూ ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. గ్రామంలోనే లోతట్టు ప్రాంతంగా ఉన్న ఎస్సీ కాలనీకి మురుగునీరు వచ్చి చేరుతుందని స్థానికులు చెప్తున్నారు. దీనిని నివారించడం కోసం సరైన విధంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మురుగునీటి నిల్వలతో రాత్రి వేళలో దోమల మోత కారణంగా నిద్రలేమి రాత్రులు గడుపుతున్నామని చెప్తున్నారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీకి పాకింగ్ యంత్రం అందుబాటులో ఉన్నప్పటికీ దోమల నివారణ కోసం చర్యలు తీసుకున్న సందర్భాలు కూడా లేవని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి దోమల నివారణతో పాటు డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరుతున్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్

## - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ ప్రతినిధి మార్చి 31(ప్రజా జ్యోతి):** జిల్లాలో వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు త్రాగునీటి కొరత, పైప్‌లైన్ లీకేజీలు, ట్యాంకర్ సరఫరా సమస్యలు వంటి ఇబ్బందులను 08416-235291 నంబర్‌కు తెలియజేయవచ్చన్నారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పనిచేస్తుందని, అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్‌పి సీఈఓ సుదీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఈఈ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దూలపల్లిలో ఎఫ్ ఎస్ ఓ 8వ బ్యాచ్ శిక్షణ ముగింపు

## - గోల్డ్ మెడల్‌తో ప్రతిభ చాటిన అరుణ




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 31(ప్రజా జ్యోతి):** దూలపల్లి లో నిర్వహించిన ఎఫ్ ఎస్ ఓ 8వ బ్యాచ్‌కు సంబంధించిన మూడు నెలల శిక్షణ విజయవంతంగా పూర్తైంది. ఈ శిక్షణలో పాల్గొన్న శిక్షణార్థులు ప్రతిభాపాటవాలను కనబరిచారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో వికారాబాద్ రేంజ్ పరిధిలో ఎఫ్ ఎస్ ఓ గా విధులు నిర్వహిస్తున్న సి అరుణ "ఫస్ట్ ఇన్ ఫస్ట్" స్థానాన్ని సాధించి గోల్డ్ మెడల్‌ను అందుకొని ప్రత్యేక గుర్తింపు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ సి సువర్ణ పి సి సి ఎఫ్ తెలంగాణ, డాక్టర్ ప్రియాంక వర్గీస్ చార్మినార్ జోన్ అండ్ దూలపల్లి డైరెక్టర్ శిక్షణార్థుల ప్రతిభను ప్రశంసించారు. వారు మాట్లాడుతూ, శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం భవిష్యత్తులో సేవా రంగంలో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం శిక్షణార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం ముందంజ

## - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్






**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 31( ప్రజా జ్యోతి):** ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం ముందంజలో ఉందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మహిళల కోసం చేపట్టిన ఉచిత ప్రయాణ పథకం ద్వారా లక్షలాది మంది లబ్ధి పొందినట్లు చెప్పారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ అప్పుల కారణంగా కొన్ని హామీలు, మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం, స్కూటీ, బంగారం తాత్కాలికంగా అమలు కాలేదని, ఆర్థిక పరిస్థితులు మెరుగైన వెంటనే అమలు చేస్తామని స్పష్టం చేశారు.మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సహకారం కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.